లను చాలా బహిరంగముగా నుంచబడును.

8. ఇల్లెన్న పిండివగయిరాలురుబ్బటం చేత్తైయుండాలి, వకోడీలకి ఉల్లిపాయలు కూడా తర గుట అలవాటై యుండాలి. (పడుచవారికి) ముసలివారికి సమముగా.

ఇతర శరణాలయముల కంటె అన్నివిధముల మిగుల సౌకర్యములు చేయబడినవి... మచ్చుకు 4, 8 వివరించెనము.

1. ముసలివితంతువులకు విగ్గులు సప్లై చేయబడును. ఎట్లా వెళ్ళమా జుట్టులేదే? అని సిగ్గు పడ నవసరం లేదు.
2. గోవిందా రామ; పాటల పుస్తకాలు కూడా తెప్పించి అట్టేపెట్టాం, చదువుకునేవాళ్ళకు
3. పడుచువారికి (వితంతువులకు) జుట్టువున్నను తీసివేయింది నెలవిహీనం 5, 6 సార్లైనా మంగలిని వప్పచెప్పతాం...
4. వీభూతిపట్లు సప్లైసమృద్ధి " చల్ మోహన రంగా, ఓరోరి బండివాడా" గొంగూరపాట మొదలైన పాటలపుస్తకాలు 95 మొదలు 130 వయస్సులోపల వారును గోవిందరామ, పుస్తకాలు చిన్నవారును తప్పక చదవి తీరవలెనని కూడా నియమం వు న
5. వారాని కొమారు భోజనం రోజూతలంట్లు.

ఇవి మచ్చును చూపించుగా నియాలాంటి మంచి సౌకర్యాలు యింకా లాచా వున్నాయి. ఒకసారి వచ్చి చూచిన మీాకే విసెదము కాగలదు. ఏవిధమైన లోట్లు [redacted] :

వి.రా:—ఇతర వివరములను తెలియగోరువారు ప్రత్యేకముగా వచ్చి మాట్లాడవలయునే గాని ప్రకటింప బడవు. మావద్ద భర్తలు భార్యలు భార్యలు మాటలవినుటకును, తామెట్లుతిరుగుచున్నను ఆటంక పరచకుం డిటకును ఉపయోగించు ఔషధరాజము లున్నది. రసవిష గంధకాదులు చేర్పబడినవి. వెల స్వల్పము. ఫల మధికము. స్వేచ్ఛగా సంచరించుటకు ఇదితప్ప వేరొంకు ఉపాయము మృగ్యము. నిజము. ఇతరమయిన మందులను. తామెత్తులనుకొని వృధా ప్రయము చేయకుడు.

ఇట్లు,
అఖిలభారత అనాథ శరణాలయం,
నక్కలకోడు. అచ్చంపాలెం పోష్టు.
గంజా తాలూకా, కృష్ణాజిల్లా.

—విష్ణుభట్ల వెంకటసుబ్బారావు.

# త్యాగతృప్తి.

చిన్నవయస్సునందు నేనుకొంతకాలము చెన్నపురిలో విద్యార్థిగనుండి నప్పుడు వినోదములు చూచుట కానాడు పార్కునకు వెళ్ళియుంటిని ఆదినములు క్రిస్మస్ దినములు అందుచేత ఎచ్చట చూచినను ఆటలు, పాటలు, మక్కిలివినోదముగా నుండెను. అది సాయంసమయ మగుటచే ఒక కుటీరమునిండ జనులు మూగియుండి గారడి చోద్యములు చూచు చుండిరి. అప్పుడు ప్రమాదవశమున దడి నిప్పంటుకొని పైకెగబ్రాకెను. జనులు దృష్టియాటలు పైనుండుటచే పెక్కండ్రికా యుపద్రవము దృగ్గోచరముగా కుండెను. చూచిన కొందరు ఒక్కమారుగ పా

కకు నిప్పంటుకొన్నది. గాని గట్టిగానరచి ద్వారముపైపు పరుగిడ సాగిరి. ఉపద్రవము సంగతి వీనుల బడగనే నేనుండు కుటీరమున జనసమూహము తుపాను సమయమున సముద్ర తరంగములవలె లేచి పిచ్చివారివలె కేకలు వైచారు ప్రాణసంరక్షణార్థమై ద్వారము కడకు బరువు పిడసాగిరి. జనులచ్చట క్రిక్కిరిసి యుండుటచే కాలుసాగుటకే వలనుపడకుండెను. అందుచేతి ప్రజాసంక్షోభము మేరమాఱి యుండెను. అచ్చటిజనులు తమమానవ తత్త్వమును మరచిపోయి మృగప్రాయులుగ సంచరింప సాగిరి. ప్రాణముల మీద మమకారమున ఒకరి కాళ్ళొకరికి బంధములు గనుట కరిచేతు లొకరికి ఉరిగాళ్ళుగను బరిణమించెను. నేనప్పుడు పైకిజూచిన, 'ఆహా! నిర్హేతుకముగ నెట్టి ఘోర మృత్యువు పాలు కావలసివచ్చినది దైవమా!' అని నిట్టూర్పు విడిచితిని.

“ఈసంక్షోభముచేత ఆకుటీరమున నొకరి మొగ మొకరికి గానబడుటలేదు; ఒకరిమాటొకరికి నచ్చుచుండుట లేదు. ఐన నట్టికోలాహలమునందు 'తొందరపడవద్దు!' అనుమాటలు బొంగుగొంతులోనొకటి అప్పుడప్పుడు వినవచ్చెను. యిట్లు హెచ్చరించు చుండు మనుష్యుడుకొన్ని నిమిషములలో ద్వారము ప్రక్కనున్న స్తంభముపై కెగబ్రాకి అచట దడిని తనచేతికర్రతో మోదుచు, 'సోదరులారా! వేగిర పడకండి! మీకు వచ్చిన యుపద్రవ మేమీలేదు. అని బిగ్గరగా బొబ్బలిడుచుండును. ఈతడెవరా యని నేనట్టి పైకిజూడ జూడగానే తుమ్మెద రెక్కలవంటి మీసములతో శోభించు పెద్దపులి మోమువంటి లావుమొగముగల యువకుడు కానవచ్చెను. అతని యొక్క హెచ్చరిక మూలముననే ప్రజల యాతురతయు ఆర్పులును క్రమముగా శమించెను. నడవలేని పిల్లలను ఎత్తుకొని పోయి బయిట విడిచి వచ్చుచుండెను. ధైర్యవిహీనులగు నబలల కామహనీయుడు చేతికర్ర నూతనిచ్చి రక్షణస్థానము జేర్చుచుండెను.

నేను నెమ్మదిగా బయిటబడి బ్రతుకుజీవుడా యని నిటూర్పు విడుచుచు నేను. దూరముగా దగులబడుచున్న పాక పైపునకు పరుగువిడుచున్న గుంపును జేరితిని. అచటనే మొట్టమొదట నిప్పు పుట్టినదని ప్రజలు దానిని జూపించుచుండిరి. ఆకుటీరమునుండి తప్పించుకొన గల్గిన జనులిదివరకే బయటికి వచ్చివైచిరి. యిక లోన ఎందరి దేహములు తగులబడుచున్న చెప్పకొనుచు ఆశ్చర్యము చూచువారలేకాని ఆపన్నులను దప్పింపగోరెడి నచ్చింత మాత్రము వారికెవ్వరికి బొడమకుండెను. వెనుక నేను మాద్వారమువద్ద చిన్న గొంతుకగల ఆయువకుడే యిచ్చటికి రానలదు లోన చనిపోవుచున్న వారిని రక్షించవలెను. అని బిగ్గరగా అరవజొచ్చెను. ఆయన చొక్కాయి మసితో గప్పబడి యుండును. పైనుండు రాలు నిప్పుకణములచేత ఈలో తూట్లు పడుచుండెను. 'మీరిక కదలి రండి, రండి!' అని యాయన కనేకులు బయటనుండి బోధించి సైగచేయు చుండినను అట్లు ఆమహనీయుడు చేయక ఒకమూల యరచుచు ద్వారముదగ్గర పడిపోయిన నగము మృతినొందిన వారి కళేబరములు బయిటికి లాగివేయుచు యింక నిట్టిసహాయము చేయుటకు ఎవ్వరైనను తోడ్పడవలసినది అని కోరుచు చుండెను. ఇట్లు ఆయన కేకలువైచు నప్పుడు ఎవ్వరు సహాయము చేయలేక పోలేదు. యింతలో యిరువురు యువకులు త్వరితముగా ఆయనను జేరుకొనెను.

అంత నామువ్వురు కలసి తొలకరి మెరుపువలె యిరిగిపడుచున్న కొరివి వెలుగులో వారుమువ్వురు ఒకపాకలో ప్రవేశించి ఒకపురుషునిబయటకు ఎత్తుకొని వచ్చిరి. అతడు కొనయూపిరి కల్గియుండెను. వెంటనే అతనిని యిరుపురికి అప్పజెప్పి వారాతని ఆసుపత్రికి గొనిపోయిరి. అంతనామువ్వురలో మొదటియువకుడు మరల ఆగుంటను సమీపించెను. వెనుక ఘురువుగు వెనకకురండి! రండి; అని బొబ్బలిడుచుండిరి. కాని ఆయన మాటలు లెక్కజేయక ఒక సగము కాలిపడుచున్న పాకను సమీపించు లోనికి పోయెను. అతడు లోనికేగిన వెంటనే పాకయొక్క సగము భాగము కాలి కూలుచుండెను. కాని ఆసాహసియుడు వెనుదివియక రంగస్థల మలంకరించి శూరునిబోలె అందుండి అతడు ఒకతోపువలెనున్నదానిని బయటికి ఎత్తుకొనివచ్చెను. ఆమో పుపమియూ కాదు చనిపోయి స్త్రీయొక్క కళేబరమును ఆమె అగ్రభాగమున స్మృతితప్పి పడిపోయిన బాలుడు గలడు అంత నాయువకుడు ఆబాలుని లేవనెత్తి తెలివివచ్చినటుల జేయ ఆబాలుడు చనిపోయిన తల్లిపైబడి సనపానము జేయ నుంకించుచుండ నాయువకుడు కన్నీరుపెట్టుకొనెను అతడు రాక అప్పట అదృశ్యమును గాంచిన ప్రతివారును కంటనీరు పెట్టిరి. మన యువకుని కుడిభుజముపై కాలినదూలము పడుటచే నాతడు బాధను భరింపజాల డయ్యె అప్పటికి అగ్ని కొంచెము చల్లారినది. అంత మనయువకునికి తగు పరిచర్యలు ఆచుట్టునున్న వారు జేసి ఆసుపత్రికి గొనిపోయిరి. ఎవ్వరిని నామోచ్ఛరణము మకరాసునందలి ఎల్లప్రజలచే పొగడబడుచున్నదో ఎవ్వరు రంగస్థ మలంకరించి వెనుదివియక శత్రువులు ప్రయోగించు బాణముల కానింబడి జయలక్ష్మిని వరించునో అవిధముగా అగ్నిప్రమాదమునుండి గెలిచిన పరోపకారియగు దేవేంద్ర అయ్యర్ ఆసుపత్రియందు మూడవదినము స్వర్గస్థుడైను అట్టిసమయమున వారిని బాగడి ప్రశంసింపని జహ్వ మద్రాసు నగరమున నాదినములలో గానరాదయ్యె.

—కొత్తపల్లి శ్రీరాములు.

---

## కోటి విద్యలు.

ఇంటిదగ్గర నుండింకా మనిఆర్డరు రాలేదు. పదోతారీకొచ్చిందని అప్పులాళ్ళు యాతనచెయ్యటం మొదలు పెట్టారు. వారిలో ముఖ్యుడు మాయింటాయన. ఏమీతోచక easy chair లోకూర్చుని Psychologuy పుస్తకం తిరగేస్తున్నా. ఇంతట్లో ‘ మోహనరావుగారూ’ కేకేశాడు post man వాడిని చూచేసరికే బ్రహ్మానందం పొందాను. ఒక నలభైఅయిదు రూపాయలుమనియార్డరు, ఒక కవరుత్తరం యిచ్చిపోయాడు. ఆకవరు విప్పి చదివేసరికి నామనస్సు కొంచెం కలక బారింది. దానిలోని డిటేల్సు యీక్రింద నుదహరిస్తున్నాను.

నాబహిప్రాణమా,

మీాపైనే నత్యంత మోహముతోనున్నందుకు నాయాశయములన్నియు నడుగంటచేయుట మెట్టిన్యాయము ? బెంగుళూరు వెళ్లిన